మహిళ నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

పేదల సంక్షేమమే సర్కారు ధ్యేయం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

పలు గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమానికి హాజరు

ధర్మపురి/ధర్మపురి రూరల్, డిసెంబర్ 29: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పేదలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నదని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దనక్కలపేట గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్లు కార్యక్రమాలను అమలు చేసేందుకే దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం పలువురి నుంచి లక్ష్మణ్‌కుమార్ స్వయంగా దరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, గ్రామ సర్పంచ్ మొగిలి శేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేశ్, గొల్లపల్లి మండల అధ్యక్షుడు నిశాంత్‌రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, నాయకులు సత్యనారాయణ, శ్రీహరి పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన

- ప్రజా పాలన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కల్వకోటలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

మేడిపల్లి, డిసెంబర్ 29: ప్రజల వద్దకే పాలన అందించే ఉద్దేశంతోనే సీఎం రేవంత్‌రెడ్డి 'ప్రజా పాలన' గ్రామసభలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. భీమారం మండలం మన్నెగూడెం, మేడిపల్లి మండలం కల్వకోట, కొండాపూర్, కట్లకుంట గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభల్లో శుక్రవారం ఆయన పాల్గొని, మాట్లాడారు. ఎన్నికల హామీలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేయాలని, పథకాలు అర్హులకు అందేలా ప్రజా పాలన గ్రామసభలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జడ్పీ ఉపాధ్యక్షుడు వొద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, సర్పంచులు ఆది హన్మక్క, గడ్డం నారాయణరెడ్డి, ద్యావనపల్లి అభిలాశ్, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని రవీందర్‌రావు, ఎంపీటీసీలు ఆది రాజన్న, పన్నాల లావణ్య, రాజేశ్వర్‌రెడ్డి, మెట్‌పల్లి ఆర్డీవో మధు, మండల ప్రత్యేకాధికారి సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్, తహసీల్దార్ వసంత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏనుగు రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తాం

- ప్రజా పాలన కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే సత్యం

కొడిమ్యాల, డిసెంబర్ 29: వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పూడూర్, నాచుపల్లి, హిమ్మత్‌రావుపేట గ్రామాల్లో ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వంద రోజుల్లో 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ అందిస్తామని చెప్పారు. రైతు భరోసా, చేయూత. 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు, మండల ప్రత్యేకాధికారి ప్రతాప్‌సింగ్, ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, జడ్పీటీసీ పునుగోటి ప్రశాంతి, సర్పంచులు పునుగోటి కృష్ణారావు, అంబటి లత-తిరుమలేశ్, పెద్ది కవిత-రవికుమార్, సింగిల్ విండో చైర్మన్లు మేన్నేని రాజనర్సింగరావు, పొలు రాజేందర్, ఎంపీటీసీలు డబ్బు జగన్‌మోహన్‌రెడ్డి, ఉప సర్పంచ్ బండ లింగారెడ్డి, నర్సయ్య తదితరులున్నారు.

మల్యాల మండలంలో దరఖాస్తుల స్వీకరణ

మల్యాల రైతు వేదికలో ఎమ్మెల్యే సత్యంను సత్కరిస్తున్న కాంగ్రెస్ నేతలు

మల్యాల, డిసెంబర్ 29: ముత్యంపేట, తక్కళ్లపల్లి, నూకపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్ దివాకరతో కలిసి హాజరయ్యారు. ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయాచోట్ల ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, ప్రజలు పథకాల కోసం దరఖాస్తులు సమర్పించాలన్నారు. అనంతరం మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో 24 మంది కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మండల కేంద్రానికి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మెదటిసారి వచ్చినందున కాంగ్రెస్ శ్రేణులు నోట్ల దండ వేసి గజమాలలో సత్కరించారు. కార్యక్రమంలో చొప్పదండి ప్రత్యేకాధికారి గూడూరి శ్రీనివాసరావు, మండల ప్రత్యేకాధికారి సురేశ్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి దేవరాజం, తహసీల్దార్ మునీందర్, ఎంపీడీవో వెంకటేశం, మార్కెట్ కమిటీ చైర్మన్ కొరండ్ల నరేందర్‌రెడ్డి, సర్పంచులు బద్దం తిరుపతిరెడ్డి, కట్కూరి తిరుపతి, గడికొప్పుల రమేశ్, రౌతు గంగామహేశ్వరి, కుమారస్వామి, మారంపల్లి సరోజన, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కొడిమ్యాల, డిసెంబర్ 29: మండల పరిషత్ కార్యాలయంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం 34 మందికి కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు నేరుగా తన వద్దకు వచ్చి పనులు చేయించుకోవాలన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, తహసీల్దార్ రవికాంత్, ఎంపీడీవో పద్మజారాణి, వైస్ ఎంపీపీ ప్రసాద్, ఎంపీటీసీలు జమాల్‌పూరి రాజేశ్వరి, సామల్ల లక్ష్మణ్, ఉట్కూరి మల్లారెడ్డి, డబ్బు జగన్మోహన్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగరావు, పీసీసీ సభ్యులు గోగూరి మహిపాల్‌రెడ్డి, నాయకులు మ్యాకల మల్లేశం, జమాల్‌పూరి రాజేందర్, చిలువేరి నారాయణగౌడ్, పిడుగు ప్రభాకర్‌రెడ్డి, గడ్డం జీవన్‌రెడ్డి, ఎడ్మల జితేందర్‌రెడ్డి, తాళ్లపల్లి అంజాగౌడ్ తదితరులున్నారు.

'ఉన్నతి' పరిశీలన

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 29 : వర్షకొండ జిల్లా పరిషత్ పాఠశాలలో 6 నుంచి 9వ తరగతి విద్యార్థులకు గత సెప్టెంబర్ నుంచి నిర్వహిస్తున్న ఉన్నతి కార్యక్రమ అమలు తీరును జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి మహేశ్ శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఇస్మాయిల్, శివకృష్ణ, మమత, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

- కొత్త ప్రభుత్వానికి సహకరిస్తాం
- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- బీర్‌పూర్‌లో 14 మందికి కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

బీర్‌పూర్‌లో కల్యాణలక్ష్మి లబ్ధిదారులు, నాయకులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సారంగాపూర్, డిసెంబర్ 29: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం బీర్‌పూర్‌లోని రైతు వేదిక ఆవరణలో 14 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 12లక్షల మందికి కల్యాణలక్ష్మి పథకాన్ని అందించిన ఘనత కేసీఆర్‌దేనని, జగిత్యాల నియోజకవర్గంలో 12వేల మంది కల్యాణలక్ష్మి ద్వారా లబ్ధిపొందారన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుంచారన్నారు. రూ.130 కోట్లతో రోళ్లవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు దాదాపు పూర్తయ్యాయన్నారు. కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇస్తామన్నారు.ప్రభుత్వానికి సహకరిస్తూ అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటామన్నారు. అనంతరం కొలాయి గ్రామంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మొదటిసారి సంజయ్ కుమార్ రావడంతో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సన్మానించి నాగలిని బహూకరించారు. అనంతరం కొల్వాయి, కమ్మునూర్ గ్రామాల్లో బాధిత కుటుంబాలను పరామర్శించారు. రేకులపల్లిలో మల్లికార్జున సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో జిల్లా కేడీసీసీబీ డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు, పార్టీ అధ్యక్షుడు నారపాక రమేశ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రావు, రామకిష్టుగంగాధర్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, డిసెంబర్ 29: నర్సింగపూర్ గ్రామ బీఆర్ఎస్ నాయకుడు బక్కశెట్టి తిరుపతి తండ్రి లింగయ్య అనారోగ్యంతో మరణించగా శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరోజన-మల్లారెడ్డి, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మహేశ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గంగారెడ్డి, నాయకులు రాజిరెడ్డి, మల్లేశం, చంద్రయ్య, నరేశ్, జీవన్, జలంధర్ రెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం : ఎమ్మెల్యే

జగిత్యాల, డిసెంబర్ 29: క్రీడల్లో గెలుపోటములు సహజమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్‌ఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో జగిత్యాల జిల్లా యువజన సర్వీసులు, క్రీడా శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు-2024 ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ, మన దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప వ్యక్తి స్వామి వివేకానంద అని, స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శంగా నిలవాలన్నారు. యూజీసీ ద్వారా రూ.25 కోట్లు మంజూరు అయ్యాయని, రెండు హాస్టళ్లు, ఆడిటోరియం మంజూరైందన్నారు. జిల్లా కేంద్రంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాలకు రూ.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని వివరించారు. అంతకు ముందు యువజనోత్సవంలో భాగంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్, జిల్లా యువజన, క్రీడా అధికారి రవికుమార్, రాజేంద్రప్రసాద్, సతీశ్, అనిల్ రావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

వినతిపత్రం ఇస్తున్న ప్రజాప్రతినిధులు

కొడిమ్యాల, డిసెంబర్ 29: పూడూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని మండల సాధన కమిటీ సభ్యులు శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పూడూర్, నర్సింహులపల్లి, గౌరాపూర్, నమిలకొండ, తుర్కాశీనగర్, శ్రీరాములపల్లి, తిప్పాయిపల్లి, నల్లగొండ, చెప్యాల, అప్పారావుపేట గ్రామాలను కలుపుతూ మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో పూడూర్ సాధన కమిటీ మండల కన్వీనర్ బండ రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

హత్య కేసులో మహిళ తో సహా ముగ్గురికి జీవిత ఖైదు

జగిత్యాల కలెక్టరేట్/ రాయికల్, డిసెంబర్ 29: భూ వివాదంలో తండ్రీ కొడుకులపై గొడ్డలి, ఇనుప రాడ్డుతో దాడి చేసి కొడుకు మృతికి, తండ్రి తీవ్రగాయాలపాలైన కేసులో మహిళతో సహా ముగ్గురు వ్యక్తులకు జీవిత ఖైదు విధిస్తూ జగిత్యాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టు జడ్జి నీలిమ శుక్రవారం తీర్పు నిచ్చారు. సీఎంఎస్ ఎస్ఐ రాజు నాయక్, పీసీ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, రాయికల్ మండలం కుర్మపల్లెకు చెందిన పుల్ల పోచాలు, గంగ మల్లయ్య తండ్రీ కొడుకులు. వీరికి గ్రామ శివారులో గల ఉన్న ఎకరం భూమిలో వ్యవసాయం చేసుకుని జీవిస్తుండేవారు. వీరు సాగు చేసుకుంటున్న భూమి వద్ద అదే గ్రామానికి చెందిన పుల్ల లస్మయ్య, పుల్ల మహేశ్, పుల్ల గంగవ్వకు భూ తగాదాలు ఉండేవి. ఈ విషయంలో ఇరు కుటుంబాలకు గొడవలు, పెద్దల సమక్షంలో పంచాయితీలు సైతం జరిగాయి. సమస్య పరిష్కారం కాకపోవడంతో కోర్టుకు వెళ్లారు. కాగా జనవరి 19, 2019 రోజున వివాదం గల భూమిలో పుల్ల లస్మయ్య, మహేశ్, గంగవ్వ ఎక్స్‌కవేటర్‌తో తవ్వుతున్నారనే విషయం తెలుసుకొని ఆపడానికి వెళ్లిన గంగమల్లయ్య, పోచాలు వెళ్లారు. దీంతో కోపోద్రిక్తులయిన లస్మయ్య, మహేశ్, గంగవ్వ గొడ్డలి, ఇనుప రాడ్, కర్రలతో గంగమల్లయ్య, పోచాలుపై దాడి చేశారు. తీవ్రగాయాలపాలైన తండ్రీకొడుకులను కుటుంబీకులు 108లో చికిత్స నిమిత్తం జగిత్యాల జిల్లా దవాఖానకు తరలిస్తుండగా, గంగమల్లయ్య మార్గ మధ్యంలోనే మృతిచెందాడు. తీవ్రగాయాలపాలైన పోచాలు చికిత్స పొందాడు. మృతుడి భార్య పుల్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు అప్పటి రాయికల్ ఎస్ఐ కరుణాకర్ కేసు నమోదు చేయగా, జగిత్యాల రూరల్ అప్పటి సీఐ రాజేశ్ కేసు విచారణ చేశారు. కాగా లస్మయ్య, మహేశ్, గంగవ్వల దాడి వల్లే గంగమల్లయ్య మృతి చెందాడని, పోచాలు గాయపడ్డాడని పీపీ జంగిలి మల్లికార్జున్ వాదించి నేరాన్ని రుజువు చేయడంతో వారికి జీవిత ఖైదు విధిస్తూ జడ్జి నీలిమ శుక్రవారం తీర్పునిచ్చారు.

పాత కక్ష్యల నేపథ్యంలో హత్య.. నిందితుడికి జీవిత ఖైదు

పాత కక్ష్యలు మనసులో పెట్టుకొని ఓ వ్యక్తిని హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా జడ్జి నీలిమ శుక్రవారం తీర్పునిచ్చారు. సీఎంఎస్ ఎస్ఐ రాజునాయక్, పీసీ కిరణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన చెట్లపెల్లి సంగయ్యకు అదే గ్రామానికి చెందిన సూర నీలయ్యకు వ్యక్తిగత, భూ తగాదాలు ఉండేవి. ఈ నేపథ్యంలో సంగయ్యను ఎలాగైనా చంపుతానని నీలయ్య పలుమార్లు హెచ్చరించాడు. జనవరి 24, 2021 రోజున సంగయ్య తన వ్యవసాయ భూమిలోకి వెళ్తుండగా, గమనించిన నీలయ్య గొడ్డలితో సంగయ్యపై దాడి చేశాడు. దీంతో నీలయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి మనుమడు చెట్లపెల్లి తిరుపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ అప్పటి సీఐ వై కృష్ణకుమార్ హత్య కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కోర్టు కానిస్టేబుళ్లు శుక్రవారం కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టడంతో పీపీ మల్లికార్జున్ కేసు వాదించి నేరాన్ని రుజువు చేయడంతో నిందితుడు నీలయ్యకు జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పునిచ్చారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలి

- జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత
- జడ్పీ స్థాయీ సంఘ సమావేశం
- హాజరైన ఎమ్మెల్యేకు సత్కారం

ఎమ్మెల్యేను అభినందిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత

జగిత్యాల, డిసెంబర్ 29: జిల్లాలో ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన జడ్పీ స్థాయీ సంఘ సమావేశం నిర్వహించారు. స్థాయీ సంఘ సమావేశంలో భాగంగా విద్య, వైద్యం, మహిళా శిశు సంక్షేమశాఖ, సాంఘిక సంక్షేమం, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి పనులు ఇతర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ, గత ప్రభుత్వం మన ఊరు, మన బడి ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అందులో భాగంగా మిగిలిన పనులు ఏమైనా ఉంటే అవి త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. కరోనా మళ్లీ వ్యాపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో నితంతరం శానిటేషన్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు వేడినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్లలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. 200 యూనిట్లలోపు కరెంటు వాడుకున్న వారికి ప్రస్తుత ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపిందని, 200 యూనిట్లలోపు కరెంట్ వాడుకునే వారు బిల్లులు చెల్లించవద్దని చెప్పారు. జిల్లాకు రూ.206 కోట్ల రైతు బంధు నిధులు రావాల్సి ఉండగా, ఇప్పటి వరకు రూ.20 కోట్లు మాత్రమే చెల్లించారని, మిగితావి వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు కార్యక్రమాలను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలని కోరారు. జగిత్యాల ఎమ్మెల్యేగా రెండోసారి గెలిచిన డాక్టర్ ఎం సంజయ్ కుమార్‌ను జడ్పీ చైర్ పర్సన్ సన్మానించారు. జగిత్యాల ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ పాఠశాలలు ఏర్పాటు చేసిందన్నారు. పల్లె దవాఖానలో మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, జిల్లా పరిషత్ సభ్యులు, జడ్పీ సీఈవో రఘువరణ్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి : యువకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీస్ అధికారులు

ఆపరేషన్ చబుత్రా

మెట్‌పల్లి, డిసెంబర్ 29 : పట్టణంలో ఆపరేషన్ చబుత్రా కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం రాత్రి డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు రోడ్లపై తిరుగుతున్న పలువురి ఆకతాయిలను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. అదే విధంగా ఆకతాయిలకు సంబంధించిన ద్విచక్రవాహనాలను సీజ్ చేశారు. అదే విధంగా స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి 8 మందిపై కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పటుబడిన వారిని కోర్టులో శుక్రవారం హాజరుపర్చారు. ఏ కారణం లేకుండా రాత్రి పూట రోడ్లపై తిరగవద్దని, మద్యం తాగి డ్రైవింగ్ చేసినా, బైక్ రేసింగ్‌కు పాల్పడిన, ఇతరుల స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ పేర్కొన్నారు. ఆపరేషన్ చబుత్రా కార్యక్రమంలో సీఐ లక్ష్మీనారాయణ, ఎస్ఐలు చిరంజీవి, ఉమాసాగర్, రషీద్ పాల్గొన్నారు.

కోరుట్ల, డిసెంబర్ 29: పట్టణంలో గురువారం రాత్రి ఆపరేషన్ చబుత్ర కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి డీఎస్పీ రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కోరుట్ల సర్కిల్ పరిధిలోని పోలీసులు జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి వేళల్లో అనవసరంగా రహదారులపై బైక్‌లపై తిరుగుతున్న పలువురు యువకులను అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ సదరు యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకలను ఇంట్లో జరుపుకోవాలని, రాత్రి 11 గంటల తర్వాత రహదారులపై తిరుగుతూ ప్రజలను ఇబ్బంది పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే తప్ప ప్రజలు రాత్రి వేళల్లో బయటకు రావద్దని సూచించారు. వ్యాపారులు తమ దుకాణాలను రాత్రి 10.30 గంటల వరకు మూసి వేయాలన్నారు. ఇక్కడ సీఐ ప్రవీణ్‌కుమార్, కోరుట్ల, కథలాపూర్ ఎస్ఐలు కిరణ్, కిరణ్‌కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

రెండో రోజూ 47,052 దరఖాస్తుల స్వీకరణ

కోరుట్ల రూరల్ : కల్లూరులో దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారులు

ఇబ్రహీంపట్నం: మూలరాంపూర్ దరఖాస్తులు స్వీకరిస్తున్న జడ్పీ సీఈవో రఘువరణ్, తహసీల్దార్ ప్రసాద్

జగిత్యాల, డిసెంబర్ 29: జిల్లాలో నిర్వహించిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలు సజావుగా జరిగాయని, శుక్రవారం మొత్తం 47,052 దరఖాస్తులు వచ్చాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా మండల, గ్రామ, మున్సిపల్ అధికారులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారన్నారు. రెండోరో జు 57 గ్రామ పంచాయతీల నుంచి 31, 996, మున్సిపాలిటీల నుంచి 15,05 6 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఇప్పటి వరకు రెండు రోజుల వ్యవధిలో గ్రామీణ ప్రాంతాల్లో 52,986, పట్టణ ప్రాంతా ల్లో 24,315, మొత్తం 77,301 దరఖాస్తులు వచ్చాయన్నారు.

పెగడపల్లి : నంచర్లలో..

ఎమ్మెల్సీ కవితతో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి

ఎమ్మెల్సీ కవితను కలిసిన లోక బాపురెడ్డి

కథలాపూర్, డిసెంబర్ 29 : నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను శుక్రవారం హైదరాబాద్‌లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, విజయ డెయిరీ మాజీ చైర్మన్ లోక భూమారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే లోక్‌సభ ఎన్నికలపై చర్చించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు. ఆయన వెంట పలువురు నాయకులున్నారు.

సీపీడబ్ల్యూఎస్ స్కీంలను పునరుద్ధరించాలి

సీఎం రేవంత్‌రెడ్డికి పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినతి

వినతిపత్రం ఇస్తున్న జీవన్‌రెడ్డి

జగిత్యాల, డిసెంబర్ 29: నియోజకవర్గంలోని బీర్‌పూర్, రాయికల్ సీపీడబ్ల్యూఎస్(సమగ్ర సు రక్షిత నీటి సరఫరా పథకాలు)లు, రాయికల్‌లోని అగ్నిమాపక కేంద్రా న్ని పునరుద్ధరణకు రూ. 5 కోట్లు మంజూరు చేయాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తిచేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం కలిసి వినతిపత్రం అందించారు. 2004-2009లో జగిత్యాల, రాయికల్, బీర్‌పూర్ ప్రాంతాల్లోని గ్రామీణులకు శుద్ధ జలం సరఫరాకు ఈ స్కీంలను ఏర్పాటు చేశారని చెప్పారు. కానీ బీఆర్ఎస్ సర్కారు మిషన్ భగీరథ నీరు అందిస్తామని ఈ పథకాలను నిలిపివేసిందని విమర్శించారు. దీంతో ప్రజలు తాగునీటి కోసం అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ ఈ స్కీంలను పునరుద్ధరించాలని సీఎంను కోరగా సానుకూలంగా స్పందించారని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

నేడు జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు

జగిత్యాల, డిసెంబర్ 29: జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో శనివారం జూనియర్ బాలుర, బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వ